- aruhi group
www.mahaaprabha.com

# నమస్తే మహాప్రభ

ప్రజల కోసం.., ప్రజలతో...మహాప్రభ

తెలుగు దినపత్రిక

బుధవారం
03-06-2026

సంపుటి : 01 సంచిక : 72 పేజీలు : 08 వెల : ₹5/-

తెలంగాణ , ఆంధ్రప్రదేశ్.



Mr. NAKKA RAJU
Chairman of Mahaaprabha

Published From RANGAREDDY TELANGANA.RNI NO : TGTEL/26/A0738 VOLUME 01 ISSUE 72 NAMASTEY MAHAAPRABHA



## భారత్‌లో ఎబోలా టెన్షన్..

- ఒక కొత్త స్ట్రెయిన్ వేగంగా వ్యాప్తి
- అప్రమత్తమైన భారత ప్రభుత్వం

3 లో



## బీజేపీకి సింగం అన్నామలై గుడ్‌బై!

- తదుపరి కొత్త పార్టీ ఏర్పాటుపై దృష్టి
- సొంత పార్టీతో ఉపఎన్నికల్లో పోటీ!!

3 లో

# జనసేన పుట్టిందే తెలంగాణలో

## అందుకే ఇక్కడి ఎన్నికల్లో పోటీ చేస్తుంది



- ఇంకెంత కాలం ఆంధ్రావాళ్లను తిడతారు
- తెలంగాణ గడ్డపై నుంచే పోరాటం పుణికి పుచ్చకున్నా
- తెలంగాణ అంటే గౌరవంతోనే కొండగట్టుకు కోట్ల విరాళం
- తెలంగాణను వ్యతిరేకించిన వారే ఎమ్మెల్యేలుగా ఉన్నారు
- తెలంగాణకు ద్రోహం జరిగితే గొంతు లేపేది జనసేనే
- తెలంగాణపై తనకున్న ప్రేమ రాజకీయాలకు అతీతం
- ఎవరి తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు
- మీడియా సమావేశంలో జనసేనాని పవన్ కళ్యాణ్ స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 2 ( మహాప్రభ )

తెలంగాణలో జనసేన పార్టీ ఉంటుందని ఆ పార్టీ అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రకటించారు. తెలంగాణలో పోటీ చేస్తామని ఆయన కుండ బద్దలు కొట్టారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కల్యాణ్ మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. దేశంలో అంతర్భాగం తెలంగాణ అని స్పష్టం చేశారు. తెలంగాణను వ్యతిరేకించిన వారే.. పదవుల్లో ఉన్నారని.. ఎమ్మెల్యేలు అయ్యారని పవన్ కల్యాణ్ వివరించారు. తెలంగాణ అంటే గౌరవం ఉంది కనుకే కొండగట్టు ఆలయానికి

-మిగతా 3 లో



## పశ్చిమ ఆసియాలో మళ్లీ యుద్ధ మేఘాలు

- మరోసారి తీవ్రస్థాయికి ఉద్రిక్తతలు
- కొలిక్కిరాని దౌత్యపరమైన ప్రయత్నాలు
- చర్చలు నిలిపేస్తున్నామని ఇరాన్ ప్రకటన
- 'హార్ముజ్' జలసంధిని పూర్తిగా మూసివేత!!

న్యూఢిల్లీ, జూన్ 2 ( మహాప్రభ )

పశ్చిమ ఆసియా (మిడిల్ ఈస్ట్)లో ఉద్రిక్తతలు మరోసారి తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌లో ఇజ్రాయెల్ తన సైనిక చర్యలను మరింత విస్తృతం చేయడాన్ని నిరసిస్తూ.. అమెరికాతో మధ్యవర్తుల ద్వారా జరుగుతున్న దౌత్యపరమైన చర్చలను ఇరాన్ సోమవారం రద్దు చేసుకుంది. ఈ మేరకు ఇరాన్ అధికారిక వార్తా సంస్థ 'తస్నిమ్' ఒక ప్రకటన విడుదల చేసింది. పశ్చిమ ఆసియాలో యుద్ధాన్ని ముగించడానికి జరుగుతున్న దౌత్యపరమైన ప్రయత్నాలు పూర్తిగా స్తంభించిపోవడంతో ఇరాన్ చర్చల బృందం ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు సదరు వార్తా సంస్థ పేర్కొంది. ఈ చర్చల నిలిపివేతపై ఇరాన్ ప్రతినిధులు స్పందిస్తూ.. "లెబనాన్‌లో ఇజ్రాయెల్ నిరంతరం సాగిస్తున్న అకృత్యాల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నాం. కాల్పుల విరమణ ఒప్పందానికి లెబనాన్ అంశం ఒక ముఖ్యమైన ముందస్తు షరతు. కానీ ఇప్పుడు లెబనాన్‌తో సహా అన్ని రంగాలలోనూ ఈ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇజ్రాయెల్ ఉల్లంఘించింది. అందుకే మధ్యవర్తుల ద్వారా అమెరికాతో జరుపుతున్న చర్చలను, పత్రాల మార్పిడిని ఇరాన్ బృందం తాత్కాలికంగా నిలిపివేస్తోంది" అని తస్నిమ్ నివేదించింది.ఆక్రమిత ప్రాంతాల నుండి

-మిగతా 3 లో

# ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

67 వేలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశాం

- టీజీపీఎస్సీ ద్వారా విడుదల చేస్తాం
- జాబ్ నోటిఫికేషన్ల జారీ నిరంతర ప్రక్రియ
- న్యాయపరమైన సమస్యలు లేకుండా భర్తీ
- నిరుపేదల సొంతింటి కల సాకారం చేస్తాం
- అద్దె ఇళ్ల బాధల నుంచి విముక్తి చేస్తాం
- సంక్షేమం, అభివృద్ధికి సమ ప్రాధాన్యం
- విజన్-2047 లక్ష్యం దిశగా ముందుకు..
- కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం
- నాటి నుంచి రాష్ట్ర హితంకై శ్రమిస్తున్నాం
- రాచరికం, పెత్తనాన్ని సమాజం సహించదు
- నలుగురి చేతిలో ఉండే పెత్తనం కాదు
- ప్రజాకాంక్షలు నెరవేర్చే ప్రజా ప్రభుత్వం
- రుణమాఫీతో రైతులను రుణ విముక్తి చేశాం
- తొలి ఏడాదిలోనే రూ.22 వేల కోట్లు జమ
- తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు నిర్మాణానికి కృషి
- సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం చిత్తశుద్ధి
- కాళేశ్వరం ప్రాజెక్టుకు మరమ్మతులు చేస్తాం
- మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దుతాం
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీ రుణాలు
- రాష్ట్ర మహిళ దేశ పారిశ్రామికరంగంలో కీలకం
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ప్రజలకు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ విషెస్
- సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్స్‌లో నిర్వహణ
- అమరవీరుల స్థూపానికి నివాళి అర్పించిన సీఎం

## త్వరలోనే జాబ్ నోటిఫికేషన్లు విడుదల

హైదరాబాద్, జూన్ 2 (మహాప్రభ )

తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా నిరుద్యోగ యువతకు సీఎం రేవంత్ రెడ్డి గుడ్ న్యూస్ చెప్పారు. త్వరలోనే పలు జాబ్ నోటిషికేషన్లను టీజీపీఎస్సీ విడుదల చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమానికి, అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం సమ ప్రాధాన్యం ఇస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఇక్కడ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో వైభవంగా నిర్వహించిన తెలంగాణ ఆవిర్భావ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు తెలంగాణ అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం... రాచరికాన్ని, పెత్తనాన్ని తెలంగాణ సమాజం ఎప్పటికీ సహించదన్నారు. ప్రత్యేక తెలంగాణ కల సాకారం చేసిన నాటి ప్రధాని మన్మోహన్ సింగ్, కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీలకు ఈ సందర్భంగా ప్రత్యేకధన్యవాదాలు తెలియజేశారు.

కాళోజీ స్ఫూర్తితో అధికారం చేపట్టాం







## కర్నాటక సిఎంగా నేడు శివకుమార్ ప్రమాణం




- ఆయనతో పాటు మరో పదిమంది మంత్రులకు అవకాశం
- లోక్‌భవన్‌లో సాయంత్రం 4గంటలకు ప్రమాణ కార్యక్రమం
- రాహుల్ సహా పలువురు కాంగ్రెస్ నేతల హాజరు

బెంగళూరు జూన్ 2 ( మహాప్రభ )

కర్ణాటక ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత డీకే శివకుమార్ 3న బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆయనతో పాటు మరో 10 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాల సమాచారం. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠానంతో డీకే శివకుమార్, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మంగళవారంనాడు చర్చలు జరిపిన అనంతరం తొలివిడత క్యాబినెట్ కూర్పునకు సంబంధించిన కసరత్తు పూర్తయినట్టు చెబుతున్నారు. కొద్ది రోజుల వ్యవధిలోనే మంత్రివర్గ విస్తరణ కూడా ఉంటుందని ఆ వర్గాలు తెలిపాయి. బెంగళూరులోని లోక్ భవన్‌లో బుధవారం సాయంత్రం 4.05 గంటలకు ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుంది. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, పలువురు సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. డీకే శివకుమార్‌తో పాటు ప్రమాణస్వీకారం చేసేవారిలో..కేజే జార్జ్, జి.పరమేశ్వర, రామలింగా రెడ్డి, కృష్ణ బైరేగౌడ, యూటీ ఖదెర్, మల్లనగౌడ బసనగౌడ పాటిల్, సతీష్ జార్కిహోళి, ప్రియాంక్ ఖర్గే, యతీంద్ర సిద్ధరామయ్య, లక్ష్మీ బెబ్బాల్కర్‌లు ఉన్నారు.పరిమిత అతిథుల సమక్షంలో నిరాడంబరంగా ఈ కార్యక్రమం నిర్వహించాలనుకుంటున్నట్లు శివుమార్ తెలిపారు. పార్టీ కార్యకర్తగా ప్రస్థానాన్ని మొదలుపెట్టిన తాను సీఎం స్థాయికి ఎదగడం వెనక గాంధీ కుటుంబం ఉందని డీకే శివకుమార్ పేర్కొన్నారు. ఒక యువ కార్యకర్తగా తనలోని సామర్థ్యాన్ని దివంగత పీఎం రాజీవ్ గాంధీ గుర్తించారని అన్నారు. జీవితాన్ని ఏవిధంగా

-మిగతా 3 లో

## ఇది మా అయ్య జాగీరే నీ అయ్య జాగీరు కాదు



- కొండగట్టుకు పైసలు నీ జేబుల నుంచి ఇచ్చినవా?
- నువ్వో పేమెంట్ ఆర్టిస్టువి
- బీజేపీ కోసమో, బీఆర్ఎస్ కోసమో ప్యాకేజీ తీసుకొని మాట్లాడుతున్నవ్
- గెలుకుతానంటే ఊరుకోం
- అమిత్ షా కోసమే మధ్యమధ్యలో ఇంగ్లీష్‌లో మాట్లాడుతున్నడు
- నీ ప్యాకేజీ నెలకు 50 కోట్లని బయట టాక్
- పవన్ కళ్యాణ్‌పై విరుచుకుపడిన మంత్రి పొన్నం, ఎమ్మెల్యే అనిరుధ్

3 లో

## రాష్ట్రంలో కాంగ్రెస్‌కు తిరుగులేదు

### తమతో పోటీకి దిగే ప్రత్యర్థులే లేరు

- రాష్ట్ర అభివృద్ధికి కేబినేట్ జట్టుగా పనిచేస్తోంది
- తామంతా నూరుశాతం చిత్తశుద్ధితో పనిచేస్తున్నాం
- ధాన్యం సేకరణ వైఫల్యం మమ్మాటికీ బిజెపిదే
- మీడియతో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క


ఖమ్మం జూన్ 2 ( మహాప్రభ )

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)పై మీడియా దృష్టి పెట్టాలని.. ఓట్లు గల్లంతు కాకుండా చూసుకోవాలని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ప్రతి ఒక్కరూ సర్ మ్యాపింగ్‌పై దృష్టి పెట్టాలన్నారు. తెలంగాణ అవతరణ వేడుకల అనంతరం ఆయన మీడియాతో చిట్‌చాట్‌గా మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యర్థులే లేరని వ్యాఖ్యానించారు. 'రైతు వ్యతిరేక పార్టీ భాజపానే. పని చేసే పార్టీలకు ప్రచారం అవసరం లేదు. అసెంబ్లీ, ఎంపీ,

-మిగతా 3 లో



## వర్షాలు ఆలస్యం.. జూన్ 4న కేరళకు నైరుతీ




**న్యూఢిల్లీ: జూన్ 2 (మహాప్రభ )**
వర్షాలు ఆలస్యం అయ్యే అవకాశాలు ఉన్నాయి. నైరుతీ రుతుపవనాలు జూన్ 4వ తేదీ నాటిని కేరళను తాకే అవకాశాలు ఉన్నాయని భారతీయ వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా జూన్ ఒకటో తేదీ నాటికి నైరుతి కేరళను తాకుతుంది. దీంతో వర్షాకాలం మొదలవుతుంది. అయితే ప్రస్తుతం మబ్బుల రాక ఆలస్యం అవుతున్నట్లు తెలుస్తోంది. జూన్ 4వ తేదీ వరకు కేరళ, తమిళనాడు, అరేబియా సముద్రం, లక్షద్వీప్‌తో పాటు మరికొన్ని ప్రాంతాలకు నైరుతి చేరుకునే అవకాశాలు ఉన్నట్లు ఐఎండీ అంచనా వేసింది. మే 26వ తేదీ వరకు నైరుతి రానున్నట్లు గతంలో ఐఎండీ చెప్పిన విషయం తెలిసిందే. కానీ నైరుతి ఆలస్యం అవుతున్న నేపథ్యంలో మే 29వ తేదీన కొత్త అప్‌డేట్ ఇచ్చారు. ఈసారి వానాకాలంలో దేశవ్యాప్తంగా సాధారణం కన్నా తక్కువ స్థాయిలో వర్షాలు ఉంటాయని గత వారం ఐఎండీ పేర్కొన్న విషయం తెలిసిందే.

## కేరళ డిప్యూటీ స్పీకర్‌గా షానిమోల్ ఉస్మాన్ ఎన్నిక


**తిరువనంతపురం జూన్ 2 (మహాప్రభ )**



కేరళ అసెంబ్లీ లో డిప్యూటీ స్పీకర్‌గా కాంగ్రెస్ నేత షానిమోల్ ఉస్మాన్ ఎన్నికయ్యారు. ఎల్డీఎఫ్ అభ్యర్థి మొహమ్మద్ ముషిన్‌పై ఆమె గెలుపొందారు. షానిమోల్‌కు 99 ఓట్లు పోలయ్యాయి. ముషిన్‌కు 34 ఓట్లు పడ్డాయి. ముగ్గురు బీజేపీ ఎమ్మెల్యేలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. స్పీకర్ తిరువంచూర్ రాధాకష్ణణ్ ఓటింగ్‌లో పాల్గొన్నలేదు. కేరళ అసెంబ్లీలో డిప్యూటీ స్పీకర్ పోస్టుకు ఎన్నికైన నాలుగవ మహిళగా ఆమె రికార్డు నెలకొల్పారు. కేఓ అయేషా బాయ్, నఫీసాత్ బీవీ, భార్గవి థంకప్పన్ గతంలో డిప్యూటీ స్పీకర్లుగా చేశారు.తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో యూడీఎఫ్ కూటమికి 102 సీట్లు వచ్చిన విషయం తెలిసిందే. స్పీకర్‌ను మినహాయిస్తే, ఆమెకు 101 ఓట్లు రావాలి. కానీ షానిమోల్‌కు 99 ఓట్లు మాత్రమే వచ్చాయి. అయితే ఎవరు ఓటు వేయలేదన్న దానిపై క్లారిటీ లేదు. ఇక ప్రత్యర్థి ఎల్‌డీఎఫ్ కూటమిలో 35 మంది ఉన్నారు. కానీ 34 ఓట్లు పడ్డాయి. ఓటింగ్ ప్రక్రియ నుంచి బీజేపీ దూరంగా నిలిచింది. అలప్పుజా జిల్లాలోని ఆరూర్ నియోజకవర్గంకు షానిమోల్ ప్రాతినిధ్యం వహిస్తున్నారు.

## అమెరికాలో 30 మంది భారతీయ ట్రక్కు డ్రైవర్లు అరెస్టు

**న్యూయార్క్ కీవ్ జూన్ 2 ( మహాప్రభ )**



అమెరికాలో అక్రమంగా జీవిస్తూ కమర్షియల్ ట్రక్కు డ్రైవర్లు గా పనిచేస్తున్న సుమారు 30 మంది భారతీయులను అరెస్టు చేశారు. ఫెడరల్ ఆపరేషన్‌లో భాగంగా వారిని అదుపులోకి తీసుకున్నారు. ఆ ట్రక్కు డ్రైవర్లను త్వరలో డిపోర్టు చేయనున్నారు. అమెరికా కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ శాఖ ఈ విషయాన్ని ప్రకటించింది. మే 11 నుంచి 15వ తేదీ మధ్య జరిగిన ఆపరేషన్ చెక్‌మేట్‌లో భాగంగా అక్రమ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నట్లు ప్రభుత్వం చెప్పింది. ఆరిజోనాలోని యుమా సెక్టార్‌లో ఉన్న బోర్డర్ పెట్రోలింగ్ ఏజెంట్లు ఆ డ్రైవర్లను అరెస్టు చేశారు. మొత్తం 52 మందిని అదుపులోకి తీసుకున్నారు. దీంట్లో 36 మందిని సెమీ ట్రక్కు డ్రైవర్లుగా గుర్తించారు. వారిలో 30 మంది భారతీయులుగా తేల్చారు. మిగితా ఆరుగురిలో మెక్సికో, ఎల్ సాల్వడార్, రష్యాకు చెందిన వారు ఉన్నారు. కొందరికి కాలిఫోర్నియా, న్యూయార్క్, వాషింగ్టన్, వర్జీనియా రాష్ట్రాలకు చెందిన కమర్షియల్ డ్రైవింగ్ లైసెన్సులు ఉన్నాయి.

## ఉక్రెయిన్‌పై రష్యా దాడులు : 12 మంది మృతి

**కీవ్ జూన్ 2 ( మహాప్రభ )**



ఉక్రెయిన్‌పై సోమవారం రాత్రి రష్యా వైమానిక దాడులకు పాల్పడింది. క్షిపణులు, డ్రోన్లతో దాడులు చేయగా.. 12 మంది మృతి చెందారు. డజన్ల సంఖ్యలో గాయాలపాలయ్యారు. కేవలం పదిరోజుల వ్యవధిలోనే ఉక్రెయిన్ రాజధానిపై రష్యా దాడి చేయడం ఇది రెండోసారి. సోమవారం రాత్రి నుంచి మంగళవారం ఉదయం 7 గంటల వరకు దాడులు కొనసాగాయి. 656 డ్రోన్లు, 73 క్షిపణులతో రష్యా దాడికి పాల్పడిందని ఉక్రెయిన్ వైమానిక దళం మంగళవారం పేర్కొంది. ప్రధానంగా ఉక్రెయిన్ రాజధాని కీవ్, సెంట్రల్ సిటీ ద్నీప్రో, తూర్పు నగరాలైన పోల్టావా, ఖార్కివ్, జపోరిజ్జియాలను లక్ష్యంగా చేసుకుని రష్యా దాడులు చేసింది. రష్యా ప్రయోగించిన క్షిపణుల్లో 40 క్షిపణులను, 602 డ్రోన్‌లను ఉక్రెనియన్ వైమానిక రక్షణ దళం ధ్వంసం చేసింది. కాగా, ఉక్రెయిన్ రాజధానిలో ఈ దాడులకు నలుగురు చనిపోయారు. ఇద్దరు చిన్నారులతో సహా 58 మంది గాయాలయ్యాయని కీవ్ మేయర్ విటాలి క్లిట్స్కో తెలిపారు. ఇక మధ్య ఉక్రెయిన్‌లోని ద్నీప్రోపెట్రోవ్స్క్ ప్రాంతంలో రష్యా దాడుల్లో ఎనిమిది మంది మృతి చెందారు. పిల్లలతో సహా మరో 36 మంది గాయపడ్డారని గవర్నర్ ఒలెక్సాండర్ గాంజా తెలిపారు. అలాగే ఈశాన్య ఉక్రెయిన్‌లోని ఖార్కివ్‌లో ఒక చిన్నారితో సహా పది మంది గాయపడ్డారని మేయర్ ఇహోర్ టెరెఖోవ్ తెలిపారు.

# త్వరలో ఇథనాల్ స్టవ్‌లు!

-వాణిజ్య ఎల్పీజీకి ప్రత్యామ్నాయం
-కేంద్ర ప్రభుత్వానికి ఇథనాల్ తయారీదారుల ప్రతిపాదనలు




**న్యూఢిల్లీ జూన్ 2 (మహాప్రభ )**
వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ వినియోగదారులకు త్వరలో ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నది. త్వరలోనే ఇథనాల్ ఆధారిత వంట పొయ్యిని అందుబాటులోకి తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. గ్రెయిన్ ఇథనాల్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (జీఈఎంఏ) ప్రెసిడెంట్ సీకే జైన్ మాట్లాడుతూ.. ఇథనాల్ తయారీదారులు వాణిజ్య అవసరాల కోసం ఈ వంట పొయ్యిపై పని చేస్తున్నారని, దీనికి సంబంధించిన ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పించారని తెలిపారు. పంపిణీ, రీఫిల్లింగ్ వంటి కొన్ని ప్రారంభ సవాళ్లు ఉన్నాయని, వాటిపై ప్రస్తుతం పని జరుగుతున్నదని, అవి పరిష్కారం అయిన తర్వాత వాణిజ్యపరంగా దీనిని ఉపయోగించడం ప్రారంభించవచ్చని అన్నారు.వాణిజ్య అవసరాల కోసం ఎల్పీజీ స్థానంలో ఇథనాల్‌ను ఉపయోగించవచ్చు. ఇది ముడి చమురుపై ప్రస్తుతం ఆధారపడుతున్న దానిలో దాదాపు 15 శాతంగా ఉంది. ఆ 15 శాతం దిగుమతిని తగ్గించుకున్నా అది పెద్ద విజయమే అవుతుంది” అని జైన్ చెప్పారు. భవిష్యత్తులో వచ్చే ఇంధన షాక్‌ల నుంచి, పెరుగుతున్న ముడి చమురు ధరల నుంచి భారత్ తనను తాను రక్షించుకోవాలని చూస్తున్న తరుణంలో, దేశం దీర్ఘకాలిక ఇంధన పరివర్తన వ్యూహంలో ఇథనాల్ బ్లెండింగ్ కీలకమైన అంశంగా ఉంటుందని అన్నారు. ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ముడి చమురు సరఫరా సంక్షోభం కారణంగా వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధరలు వరుసగా పెరుగుతూనే ఉన్నాయి.

# మద్రాసు హైకోర్టులో సీఎం విజయ్‌కు ఊరట..

**చెన్నై జూన్ 2 (మహాప్రభ )**




ఆదాయ వివరాలను దాచిపెట్టిన కేసులో మనీల్యాండరింగ్ చట్టం కింద దర్యాప్తు చేపట్టాలని తమిళనాడు సీఎం విజయ్(జవీ ఎఱఖిుఎ)పై నమోదు అయిన పిటీషన్‌ను మద్రాసు హై కోర్టు తిరస్కరించింది. చీఫ్ జస్టిస్ ఎస్ఏ ధర్మాధికారి, జస్టిస్ జీ అరుల్ మురుగన్‌తో కూడిన డివిజన్ బెంచ్ ఇవాళ ఈ కేసులో ఇవాళ విచారణ చేపట్టింది. అయితే పిటీషనర్ తన అభ్యర్థనను వెనక్కి తీసుకుంటున్నట్లు కోర్టును కోరారు. ఈ అంశంలో ఆ పిటీషన్ విత్‌డ్రా చేసుకునేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. పిటీషనర్ ప్రకారం.. 2015లో విజయ్ నివాసంలో ఆదాయపన్ను శాఖ సోదాలు చేపట్టింది. ఆ సమయంలో అతని ఇంట్లో సుమారు 15 కోట్ల నగదు చిక్కింది. పులి సినిమాకు రెమ్యునరేషన్‌లో భాగంగా ఆ మొత్తం అందిటన్లు తెలుస్తోంది.కానీ అకౌంట్స్ లెక్కల్లో ఆ డబ్బు గురించి వెల్లడించలేదు. దీంతో ఐటీశాఖ విజయ్‌పై సుమారు 1.5 కోట్ల పెనాల్టీ విధించింది. ఆ జరిమానాకు వ్యతిరేకంగా మద్రాసు హైకోర్టులో విజయ్ పిల్ వేశారు. ఫిబ్రవరి 5వ తేదీన కోర్టు ఆ పిటీషన్‌ను డిస్మిస్ చేసింది. కొడంగయ్యూర్కు చెందిన ఎం రాజ్‌కుమార్ కొత్తగా మరో పిటీషన్ వేశారు. గతంలో సోదాలు నిర్వహించిన సమయంలో దొరికిన మెటీరియల్ ఆధారంగా ఆదాయపన్ను శాఖ సోదాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.ఐటీ చట్టం కింద చర్యలు తీసుకోవాలని కోరారు. నేరానికి పాల్పడిన విజయ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలన్నారు. ఆదాయ వివరాలను దాచిన విజయ్‌పై చీటింగ్, క్రిమినల్ కేసు పెట్టాలని పిటీషన్ కోరారు. అయితే ఆ పిటీషన్‌ను వెనక్కి తీసుకునేందుకు పిటీషనర్ అంగీకరించడంతో కోర్టు ఓకే చెప్పింది.

# స్నేహం పేరుతో దాడి చేయడం ఆమోద్యయోగం కాదు


**న్యూఢిల్లీ: జూన్ 2 (మహాప్రభ )**



యూపీలోని ఘజియాబాద్‌లో ఇటీవల ఓ వ్యక్తిని అతని స్నేహితులు కత్తితో పొడిచి చంపిన విషయం తెలిసిందే. ఆ ఘటన పట్ల సీఎం యోగి ఆదిత్యనాథ్(జవీ ౯శీస్త్రఱ ూాంత్‌ఖిుఅఫ్త్ర) స్పందించారు. స్నేహం ముసుగులో ఓ వ్యక్తిని హత్య చేయడం ఆమోదయోగ్యం కాదు అని ఆదిత్యనాథ్ అన్నారు. తమ పిల్లలకు క్రమశిక్షణ, మార్గదర్శనం చేయలేకపోతున్న వారు తీవ్రమైన తప్పులు చేస్తున్నారని అన్నారు. ఆవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఓ మౌలానా చేసిన సూచనను ఆయన వ్యతిరేకించారు. భారతీయ సంస్కృతిలో గోవును మాతగా ఆరాధిస్తారన్నారు. అటువంటి బంధానికి ప్రత్యేకంగా గుర్తింపు అవసరం లేదన్నారు. తల్లిని గౌరవించాలని ఓ కుమారుడికి చెప్పాల్సిన అవసరం లేదని, తల్లులకు, గోవుల పట్ల పిల్లలు ప్రేమతో ఉంటారన్నారు.గోవుల ఫోటోలను సోషల్ మీడియాలో పోస్టు చేసి, బక్రీద్ శుభాకాంక్షలు చెబుతున్న వారికి ఆయన వార్నింగ్ ఇచ్చారు. యూపీలో గో హత్య జరిగే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. బంగ్లాదేశ్, పాకిస్థాన్‌లో హిందువులపై దాడి జరుగుతుంటే, వివిధ మతాలకు చెందిన నేతలు మౌనంగా ఉన్నారని విమర్శించారు స్థానిక ప్రభుత్వ చర్యలను అక్కడి మత నేతలు ఖండించడం లేదన్నారు. భారత్‌కు పాకిస్థాన్ శత్రువు అని ఆ నేతలు పబ్లిక్‌గా చెప్పాలన్నారు. గతంలో రామనవమి, జన్మాష్టమి, దుర్గాపూజా, కన్వర్ యాత్ర పండుగల వేళ రాష్ట్రంలో అలజడి పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు ప్రశాంతంగా ఆ పండుగలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.గతంలో మహిళలు, విద్యార్థులు, వ్యాపారులు అభద్రతాభావంలో ఉండేవారని, కానీ ఇప్పుడు పరిస్థితి మారిందన్నారు. కరుణ, అహింసా అనేవి ఉత్తమ మానవ గుణాలని, కానీ శాంతి, భద్రతను ఎదుర్కొనేందుకు సమాజం సిద్ధంగా ఉండాలన్నారు. శ్రీరాముడు, శ్రీకృష్ణుడి బోధనలు ఆయన గుర్తు చేస్తూ.. ప్రజలను, మహిళలను, అణగారిన వారిని రక్షించుకోవాలన్నారు. జాతి వ్యతిరేక కార్యకలాపాలను అడ్డుకోవాలన్నారు.

# మరో రెండుమూడు రోజుల్లో కేరళకు నైరుతి రుతుపవనాలు..

-భారత వాతావరణ కేంద్రం వెల్లడి..!



**న్యూఢిల్లీ: జూన్ 2 (మహాప్రభ )**
దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఎదురుచూస్తున్న నైరుతి రుతుపవనాల రాక ఆలస్యమవుతున్నది. సాధారణంగా జూన్ 1న కేరళ ను తాకే ఈ రుతుపవనాలు ఈసారి కొన్ని రోజులు ఆలస్యంగా వస్తున్నాయి. రాబోయే రెండు మూడు రోజుల్లో రుతుపవనాల ప్రవేశానికి పరిస్థితులు అనుకూలంగా మారుతున్నాయని భారత వాతావరణ కేంద్రం మంగళవారం ప్రకటించింది. జూన్ 4 లేదా 5వ తేదీన రుతుపవనాలు కేరళ తీరాన్ని తాకే అవకాశం ఉందని అంచనా వేశాయి.మొదట మే 26 నాటికే రుతుపవనాలు వస్తాయని ఐఎండీ అంచనా వేసినప్పటికీ, వాతావరణంలో మార్పుల కారణంగా అది సాధ్యపడలేదు. గాలుల వేగం తక్కువగా ఉండటం, బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ పరిస్థితుల వల్ల రుతుపవనాల కదలిక మందగించింది. కేరళలోని 60 శాతం వాతావరణ కేంద్రాల్లో వరుసగా రెండు రోజులపాటు 2.5 మిల్లీమీటర్ల కంటే ఎక్కువ వర్షపాతం నమోదవడంతో పాటు, గాలుల దిశ, వేగం వంటి నిర్దిష్ట ప్రమాణాలను అందుకుంటేనే రుతుపవనాల ఆగమనాన్ని అధికారికంగా ప్రకటిస్తారు. ప్రస్తుతం ఈ పరిస్థితులు ఇంకా పూర్తిస్థాయిలో ఏర్పడలేదు. ఈ ఏడాది దేశంలో వర్షపాతం సాధారణం కంటే తక్కువగా, దీర్ఘకాలిక సగటులో కేవలం 90 శాతం మాత్రమే నమోదయ్యే అవకాశం ఉందని ఐఎండీ ఇప్పటికే హెచ్చరించింది. ఇది వర్షాధార వ్యవసాయంపై ఆధారపడిన రైతుల్లో ఆందోళన కలిగిస్తోంది. రుతుపవనాల రాక ఆలస్యం కావడంతో ఉత్తర, మధ్య భారతదేశంలో ఎండల తీవ్రత, వడగాలులు కొనసాగుతున్నాయి. రుతుపవనాలు కేరళను తాకిన తర్వాత, నెమ్మదిగా దేశంలోని ఇతర ప్రాంతాలకు విస్తరిస్తాయి.

## ఈయూ వ్యాఖ్యలను ఖండించిన ఇరాన్

**న్యూఢిల్లీ: జూన్ 2 (మహాప్రభ )**



ఇటీవల ఇరాన్ కువైట్‌పై దాడులు చేసింది. ఈ దాడుల్ని యూరోపియన్ యూనియన్(ఈయూ) ఖండించింది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి దాడులు చేసిందని తీవ్రంగా ఆరోపించింది. అయితే ఈ ఖండనను ఇరాన్ వ్యతిరేకించింది. ఈయూ ప్రకటనపై ఇరాన్ విదేశాంగ మంత్రిత్వశాఖ సామాజిక మాధ్యమం ఎక్స్ పోస్టులో తీవ్రంగా విమర్శించింది. కాగా, ‘పొరుగు దేశాల్లోని స్థావరాల నుండి అమెరికా జరిపిన దురాక్రమణకు వ్యతిరేకంగా తమను తాము రక్షించుకునేందుకు ఆత్మరక్షణ హక్కును వినియోగించుకున్నందుకు ఇరాన్‌ను నిందిస్తూ యూరోపియన్ యూనియన్ ప్రకటన చేసింది. ఈ ప్రటకన పక్షపాత ధోరణికి ఒక చక్కటి ఉదాహరణ. ఇది కపటమైనది.. నిర్లక్ష్యపూరితమైనది. తాను ఎప్పటినుంచో సమర్థిస్తున్నామని చెప్పుకుంటున్న చట్టబద్ధ పాలనకు, ఐక్యరాజ్యసమితి చార్టర్ సూత్రాలకు ఇయు కట్టుబడి ఉండాలి. చట్టవిరుద్ధమైన దాడులకు ప్రతిస్పందించేవారిని నిందిస్తూ, దురాక్రమణదారులను బుజ్జగించడం అది మానుకోవాలి’ అని ఇరాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఇస్మాయిల్ బఖాయీ సోమవారం ఎక్స్‌పోస్టులో పేర్కొన్నారు.

# సమసమాజ స్థాపనే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యం: బండి రమేష్



**కూకట్పల్లి, జూన్ 2: (మహాప్రభ)**

ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమసమాజ స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతోందని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బోయినపల్లి, బాలానగర్, మూసాపేట, అల్లాపూర్ ప్రాంతాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ సకల జనుల పోరాట ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో దోచుకోవడం, దాచుకోవడం తరహాలో పాలన సాగిందని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రధాన అజెండాగా తీసుకుని అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ ఫలాలు అందేలా కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు.
మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా కోటి మంది మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో పెట్రోల్ బంకులు, సూపర్ మార్కెట్లు, బస్సుల కేటాయింపు వంటి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజాపాలనలో భాగంగా ప్రతి పేద కుటుంబానికి ఇల్లు నిర్మించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. సన్న బియ్యం పంపిణీ ద్వారా ప్రజలకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని చెప్పారు. రైతులకు రుణమాఫీ అమలు చేయడంతో పాటు బోనస్ కూడా అందించామని, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని బండి రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మార్కెటింగ్ కమిటీ సభ్యులు, టెంపుల్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మైనారిటీ, ఎస్సీ సెల్, బీసీ సెల్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**గాంధారి, జూన్ 2 (మహాప్రభ)**

భారతీయ జనతా పార్టీ గాంధారి మండల శాఖ ఆధ్వర్యంలో గాంధారి మండల కేంద్రంలోని మండల మండల అధ్యక్షులు ఈకే మధుసూదన్ రావు, అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పోతంగల్ కిషన్ రావు, బిజెపి మాజీ మండల అధ్యక్షులు సాయి బాబా, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ శ్రీకాంత్, మండల ఉపాధ్యక్షులు హుస్సేన్ కిసాన్, మోర్చా మండల అధ్యక్షులు సంజువ్, సొసైటీ డైరెక్టర్ శివాజీ రావు, బూత్ అధ్యక్షుడు రవి, బూత్ అధ్యక్షుడు బాబురావు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట పోలీస్ స్టేషన్లో సీఐ సై దానాయక్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**రామాయంపేట జూన్ 2 ( మహాప్రభ )**

రామాయంపేట పోలీస్ స్టేషన్లో సీఐ సైదా నాయక్ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా స్థానిక సర్కిల్ ఆఫీస్ వద్ద జెండా ఎగరవేసి సంబరాలు చేసుకున్నారు. అలాగే అమరవీరులకు నివాళులు అర్పించి రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎస్సై బాలరాజు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన- వడ్త్యా రమేష్



**దేవరకొండ డివిజన్( మహాప్రభ ) జూన్02**

డిండి మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గం నాయకులు వడ్త్యా రమేష్ జెండా ఆవిష్కరించారు. అనంతరం దేవరకొండ నియోజకవర్గం ప్రజలకు బి.ఆర్.ఎస్ పార్టీ కార్యకర్తలకు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం శుభాకాంక్షలు తెలిపి పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు మాజీ జెడ్పిటిసి రాఘవాచారి, పున్న లింగమయ్య, పీర్ మహమ్మద్, డిండి మాజీ సర్పంచ్ బలుమూల తిరుపతయ్య, పి ఏ సి ఎస్ డైరెక్టర్ రామ లక్ష్మయ్య, మాజీ ఉప సర్పంచ్ విజయ్, నోముల మహేష్, జబ్బర్, జై వెంకట్ రెడ్డి, బలమూరి లక్ష్మయ్య, సుంకరి చంద్రయ్య, మసీద్, వార్డు సభ్యులు భాష, కొనుగోలు ముత్యాలు, సతీష్, అన్వర్, భాస్కర్, మైనుద్దీన్, లక్ష్మయ్య, జాంగిర్, జానీ, హుస్సేన్, సాయి చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రామాయంపేట బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు



**రామాయంపేట జూన్ 2 మహాప్రభ**




జూన్ 2 తెలంగాణ ప్రజల ఆత్మగౌరవ పోరాటానికి ప్రత్యేకంగా నిలిచిన చరిత్రాత్మక రోజు. అనేక త్యాగాలు ఉద్యమాలు మరియు ప్రజల ఆకాంక్షల ఫలితంగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం మరియు స్వభిమానానికి నిదర్శనంగా నిలుస్తుంది ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రాష్ట్రం మరింత ప్రగతి సాధించాలని ప్రతి కుటుంబంలో సుఖ సంతోషాలు వెల్లి విరియాలని ఆకాంక్షిస్తూ ఈరోజు రామాయంపేట పట్టణంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు, అభిమానులు అందరూ జాతీయ జెండాను ఎగురవేసి సంబరాలు జరుపుకోవడం జరిగింది మరియు తదుపరి కార్యక్రమం తర్వాత పార్టీ ఐ కామెంట్ చెప్పిన విధంగా జాతీయ జెండా దగ్గర ని లు లుచొని ప్రతి ఒక కార్యకర్త నాయకుడు ప్రతిజ్ఞ చేయడం జరిగింది జై తెలంగాణ జై రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు

# కేత్ బచావో అభియాన్ నేల ఆరోగ్య పరిరక్షణ కాంపెయిన్ ప్రారంభం

**జమ్మికుంట, జూన్ 2 మహాప్రభ**

కరీంనగర్ జిల్లా జమ్మికుంటలో కృషి విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాఖ, ఏటీఎంఏ ఆధ్వర్యంలో కేత్ బచావో అభియాన్ నేల ఆరోగ్య పరిరక్షణ కాంపెయిన్ ప్రారంభమైంది.జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పోస్టర్‌ను ఆవిష్కరించి, జూన్ 1 నుండి 30 వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. కేడీసీసీ బ్యాంక్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలకు అనుగుణంగా అవగాహన కల్పించాలని సూచించారు.రైతులలో నేల ఆరోగ్య పరిరక్షణపై అవగాహన పెంచడమే ఈ కాంపెయిన్ ప్రధాన లక్ష్యం.

# నాటి రాజ్యాంగమే నేటి తెలంగాణ రాష్ట్రం

**- జ్ఞానమాల కన్వీనర్ సింగూరు పాండు**

**కూకట్పల్లి, జూన్ 2 (మహాప్రభ)**

దయరుగూడా, జూన్ 2: తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని దయరుగూడాలోని అంబేద్కర్ పార్క్‌లో జ్ఞానమాల నిర్వహణ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ అమరులకు ఘన నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న జ్ఞానమాల కన్వీనర్ సింగూరు పాండు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జై తెలంగాణ నినాదాలతో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, రాజ్యాంగం కల్పించిన హక్కుల వల్లే ప్రజలు తమ





సొంత రాష్ట్రంలో స్వేచ్ఛగా, గౌరవంగా జీవిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. రాజ్యాంగాన్ని పాలకులు సక్రమంగా అమలు చేసి ఉంటే తెలంగాణ ఉద్యమ సమయంలో అనేక ఆత్మబలిదానాలు జరిగేవి కావని అన్నారు. రాజకీయ పార్టీల మనుగడ కోసం తమ పిల్లలను కోల్పోయిన తల్లిదండ్రులకు తీరని విషాదం మిగిలిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరుల కుటుంబాలను ప్రభుత్వం గుర్తించి, వారికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి, అలాగే అన్ని వర్గాల ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మేకల నర్సింగ్ రావు, అంబేద్కర్ సంఘం సభ్యుడు దుబాల మురహరి, జ్ఞానమాల నిర్వహణ సభ్యులు బేగారి నర్సింహా, పోతురాజు రమేష్, పసులది రాములు, మద్దెల గిరి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో అమరులకు, తెలంగాణ ఉద్యమ వీరులకు జోహార్లు తెలుపుతూ నినాదాలు చేశారు.

# గ్రామ గ్రామాన, పట్టణాల్లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పెద్దపల్లి/కరీంనగర్ రూరల్, జూన్ 2 (మహాప్రభ)**

రాష్ట్రవ్యాప్తంగా 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. పెద్దపల్లి నియోజకవర్గంలో గ్రామ గ్రామాన, పట్టణాల్లో వేడుకలు ఉత్సాహంగా నిర్వహించారు.మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించారు. అయ్యప్ప టెంపుల్ చౌరస్తా వద్ద తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. కేటీఆర్ ఆదేశాల మేరకు తెలంగాణ రక్షణ ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం సాధించిన అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం నిరోధిస్తోందని విమర్శించారు. తెలంగాణ శక్తులన్నీ మళ్లీ ఏకం కావాల్సిన సమయం ఆసన్నమైందని, తెలంగాణ తల్లి ఆశయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా కేంద్ర గ్రంథాలయంలో కూడా వేడుకలు ఘనంగా జరిగాయి. చైర్మన్ అన్నయ్య గౌడ్ జాతీయ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పాఠకులు పాల్గొన్నారు.పెద్దకాల్వల గ్రామ బస్టాండ్ వద్ద










తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి, ఉద్యమకారులకు ఘన సన్మానం చేశారు. సతేంద్ర కొమురయ్య యాదవ్ మాట్లాడుతూ, ఉద్యమకారుల త్యాగాలకు తగిన గుర్తింపు ఇవ్వాలని, 250 గజాల స్థలం, పెన్షన్ హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.కరీంనగర్ రూరల్ మండలంలోని చింతకుంటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణరావు జాతీయ జెండా ఆవిష్కరించి, జై తెలంగాణ నినాదాలు చేశారు. ఉద్యమంలో అమరుల త్యాగాలను గుర్తుచేసి, తెలంగాణలో మళ్లీ ఆంధ్ర ఆధిపత్యాన్ని సహించేది లేదని స్పష్టం చేశారు.అమరుల త్యాగాలను స్మరించుకుంటూ, తెలంగాణను కాపాడుకోవాలని నేతలు పిలుపునిచ్చారు.

# ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ రాష్ట్రం

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**గాంధారి, జూన్ 2 (మహాప్రభ)**





ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ రాష్ట్ర సాధన అని తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని గాంధారి మండల కేంద్రంలో తాసిల్దార్ రేణుక చౌహాన్, స్థానిక సర్పంచ్ మమ్మాయి రేణుక సంజువ్ యాదవ్, మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన అనేది ఎన్నో త్యాగాలు, పోరాటాలు, ఆకాంక్షల ఫలితమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జూన్ 2 తెలంగాణ చరిత్రలో అత్యంత చారిత్రాత్మకమైన రోజు అనేక దశాబ్దాల సుదీర్ఘ పోరాటాలు, ఉద్యమాలు,త్యాగాల ఫలితంగా 2014 జూన్ 2న తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా అవతరించింది. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రతిబింబించే విధంగా దేశభక్తి, ప్రాంతీయ అస్తిత్వ భావాలను రేకెత్తించింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంజీవ్ యాదవ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడుఆకుల శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ పరమేష్, సొసైటీ చైర్మన్ సాయి కుమార్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్లు, మహిళా అధ్యక్షురాలు, మహిళలు, ప్రతినిధులు, అధికారులు, పోలీస్ బృందం, కార్యాలయ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కేసీఆర్ ఉద్యమ నాయకత్వం, సబ్బండ వర్గాల పోరాటం కలిసి తెలంగాణ రాష్ట్రం పురుడు పోసుకున్నది.

**బి ఆర్ ఎస్. పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్**



**దేవరకొండ జూన్ 2( మహా ప్రభ**

-సాధించుకున్న రాష్ట్రాన్ని పదేళ్ల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్నాం. సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దేశానికే ఆదర్శంగా

-అమరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలి

-సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ

-దేశందశాబ్దాల కాలపు కొట్లాటకు,నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు.

-శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించి, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

-సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా పాలన సాగించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్

-అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలి

-ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని

-నీళ్లు,నిధులు,నియామకాల్లో మావాటా మాకు కావాలంటూ కొట్లాడిన తెలంగాణ సబ్బండ వర్గాల ఆకాంక్ష నేరవేరిన రోజు

-నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు సాకారమైన సుదినం జూన్ 2వ తేదీ

-60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఉద్యమ ఆశలు,అమరవీరుల ఆశయాలు నెరవేరిన రోజు నేడు

-దేశంలో 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడిన రోజు

-రాష్ట్ర సాధనలో అమరులైన వీరులకు సలాం...

-తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలో జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను ఆవిష్కరించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

సబ్బండ వర్గాలు ఏకమై గర్జించి, ఆత్మగౌరవం కోసం సాగిన పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

అన్నారు.మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలో జాతీయ పతాకాన్ని, పార్టీ జెండాను బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......కేసీఆర్ ఉద్యమ నాయకత్వం, సబ్బండ వర్గాల పోరాటం కలిసి తెలంగాణ రాష్ట్రం పురుడు పోసుకున్నది అని ఆయన తెలిపారు.సాధించుకున్న రాష్ట్రాన్ని పదేళ్ల పాటు కంటికి రెప్పలా కాపాడుకున్నాం. సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో దేశానికే ఆదర్శంగా మారిందని ఆయన అన్నారు.అమరుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుంటూ, తెలంగాణ అస్తిత్వం, ఆత్మగౌరవ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కంకణబద్ధులై ఉండాలి ఆయన కోరారు.దేశందశాబ్దాల కాలపు కొట్లాటకు,నాలుగు కోట్ల ప్రజల తండ్లాటకు విముక్తి లభించిన రోజు నేడు అని అన్నారు.శాంతియుతంగా పార్లమెంటరీ పంథాలో కొట్లాడి స్వరాష్ట్రాన్ని సాధించి, ఉమ్మడి రాష్ట్ర పాలనలో ఆగమైన తెలంగాణను స్వయం పాలనలో అభివృద్ధి చేసిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి అని ఆయన అన్నారు.సకల జనుల సంక్షేమాన్ని కొనసాగిస్తూ, సమస్త రంగాల్లో ప్రగతిని సాధిస్తూ, పదేండ్ల అనతికాలంలో తెలంగాణను దేశానికే ఆదర్శంగా పాలన సాగించిన తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన గుర్తు చేశారు.అన్ని వర్గాల ప్రజల జీవన విధానం మరింత గుణాత్మకంగా సాగే దిశగా పాలనా ప్రాధాన్యతలను ఎంచుకొని అమలు చేయాలి అని ప్రభుత్వాన్ని కోరారు.ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ప్రజల్లో విశ్వాసం నింపాలని అని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ మరింత ప్రగతిని సాధిస్తూ, పాడి పంటలతో వర్ధిల్లుతూ, రైతులు సబ్బండ కులాలు, సకలజనుల జీవితాలు సుఖ సంతోషాలతో నిండాలి అని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్,బిఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షులు రాజీనేని వెంకటేశ్వర్ రావు,మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య,మాజీ జడ్పీటీసీ బోయపల్లి శ్రీనివాస్ గౌడ్,మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,మాజీ రైతు బంధు అధ్యక్షులు ఉజ్జిని విద్యాసాగర్ రావు,మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ ముక్కమల్ల బాలయ్య, బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు, బిఆర్ఎస్వీ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీల రవికుమార్, మాధవ రావు,కౌన్సిలర్లు పొట్ట మధు,పొట్ట మురళి, మాజీ వైస్ ఎంపీపీ అరెకంటి రాములు, కార్మిక విభాగం నాయకులు మహమ్మద్ జనీబాబ,మాకం చంద్రమౌళి,మాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,తోటకూరి పరమేష్,పులిజాల జానీ, గిరామోని శ్రీను, బాబా,రవీందర్ రావు,యాదగిరి రావు,వడత్య బాలు,మాడెం రాములు, వాజిద్ పాషా,గుండాల వెంకట్,నేనావత్ నాగార్జున, పగిడిమర్రి సతీష్,పగిడిమర్రి నాగరాజు, సూరి,సైదులు,సురేష్, వెంకట్,తదితరులు పాల్గొన్నారు.

# మహిళా డిగ్రీ కళాశాలలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**గాంధారి, జూన్ 2 (మహాప్రభ)** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నందు ఉన్న తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి నందు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని చాలా ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి. శోభారాణి, ప్రొఫెసర్ జయశంకర్ మరియు తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. తదనంతరం జాతీయ జెండా ను ఎగురవేసి, అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, అధ్యాపక బృందం పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవం

**-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి**




**దేవరకొండ జూన్ 2( మహాప్రభ )** మునగాల కొండల్ రావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల (అటానమస్),దేవరకొండలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రామావత్ రవి చేతుల మీదుగా ఘనంగా త్రివర్ణ పతాక ఆవిష్కరణ మహోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల ప్రాణ త్యాగాల ఫలితంగా,ఎంతోమంది మహానుభావుల కృషి ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని గత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ఉద్యమాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.కోటయ్య, అకాడమిక్ కోఆర్డినేటర్ సి.లింగమయ్య , కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ జి.లింగారెడ్డి, డాక్టర్ వి.మకట్లాల్, డాక్టర్ కే. రేణుక తదితర కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యావపూర్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం.



**తూప్రాన్, జూన్ 2.(మహాప్రభ)** మెదక్ జిల్లా తూప్రాన్ మండలం యావపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ సర్పంచి యాంజాల స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వామి మాట్లాడుతూ ఎందరో విద్యార్థుల ప్రాణ బలిదానాలు, కోట్లాదిమంది గుండెచప్పుడు అయిన తెలంగాణ రాష్ట్ర సాధన సాకారం గర్వించదగ్గ విషయమని ఈ రాష్ట్ర సాధనలో ప్రతి ఒక్కరు పాల్గొని నాటి రాష్ట్ర సాధన హక్కుల కమిటీకి చేయుతనందించారని అన్నారు. ఇందులో గ్రామ సెక్రెటరీ, పాలకవర్గం సభ్యులు, యువకులు గ్రామస్తులు మహిళలు పాల్గొని విజయవంతం చేశారు.

# దేవరకొండ పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారుల సమావేశం జయప్రదం

**-రూ. కోట్ల టర్నోవర్‌తో 22 బ్రాంచ్‌లలో 3వ స్థానంలో దేవరకొండ శాఖ: బ్యాంక్ చైర్మన్ తడక రమేష్**

**-ఖాతాదారులకు ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బంది: ఖాతాదారుల ప్రశంసలు**







**దేవరకొండ జూన్ 2 ( మహాప్రభ )** దేవరకొండ పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఖాతాదారుల సమావేశం బ్యాంక్ ప్రాంగణంలో బ్యాంకు చైర్మన్ తడక రమేష్ గారి అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మెన్ భారత రాజేంద్రప్రసాద్, సీఈఓ సీత శ్రీనివాస్ బ్యాంక్ మేనేజర్ కేతావత్ పార్థునాయక్, అసిస్టెంట్ మేనేజర్ భాగ్యశ్రీ , బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాలుగొన్నారు. ఈ సందర్భంగా ఖాదారులు అంకం చంద్రమౌళి మాట్లాడుతూ దేవరకొండ బ్రాంచ్ వారు ఖాతాదారులకు ఉత్తమమైన సేవలు అందిస్తున్నారు, వారి సేవలను మేము మరువలేము అన్నారు. అనంతరం, చైర్మన్ తడక రమేష్ మాట్లాడుతూ దేవరకొండ బ్రాంచి 2012లో ప్రారంభించిన్నాము నేడు ఈ బ్రాంచ్ టర్నోవర్ 22 బ్రాంచిలలో 3వ స్థానంలో వుంది. అంతా ఖాతాదారుల నమ్మకం, మా సిబ్బంది సేవలు అని అన్నారు, బ్యాంక్ మేనేజర్ పార్థునాయక్ బ్యాంకు పెద్దలకు హాజరైన ఖాతాదారులకు కృతజ్ఞతలు తెలియజేసినారు.

# ఆరుదశాబ్దాల కల సాకారమైన సుదినం.

**- నేనావత్ బాలు నాయక్ శాసనసభ్యులు**



**దేవరకొండ జూన్ 2 ( మహాప్రభ )** నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష నెరవేరిన శుభతరుణాన్ని పురస్కరించుకొని నేడు దేవరకొండ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఆవిష్కరించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభసందర్భంగా దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో మహానుభావుల త్యాగాలు, ఉద్యమ స్ఫూర్తి ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని పేర్కొంటూ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షలను సాకారం చేసుకుని తెలంగాణ అభివృద్ధి, సంక్షేమ రంగాల్లో దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తెలంగాణను సమగ్ర అభివృద్ధి, సామాజిక న్యాయం, ఆర్థిక పురోగతి దిశగా ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని చెప్పారు. రైతుల సంక్షేమం, మహిళల సాధికారత, యువతకు ఉపాధి అవకాశాలు, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శక, జవాబుదారీతనంతో కూడిన పాలనను అందిస్తూ, ప్రతి కుటుంబానికి అభివృద్ధి ఫలాలు చేరేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుక సందర్భంగా దేవరకొండ ప్రజలందరూ ఐక్యంగా, సౌభ్రాతృత్వంతో ముందుకు సాగుతూ, తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,దేవరకొండ ఆర్ డి ఓ పి. పద్మ ప్రియా, మున్సిపల్ చైర్మన్ పున్న శైలేజా వెంకటేశ్వర్లు, డి ఎస్.పి శ్రీనివాస్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్ అలంపల్లి నర్సింహా,ప్రజా ప్రతినిధులు,కౌన్సిలర్లు, మండల పార్టీ అధ్యక్షులు,మండల ముఖ్య నాయకులు,సర్పంచులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కొండమల్లేపల్లి శాఖ ద్వితీయ వార్షికోత్సవం

**-బ్యాంకు సేవలను ప్రజలు, రైతులు, వ్యాపారులు సద్వినియోగం చేసుకోవాలి: బ్యాంకు చైర్మన్ తడక రమేష్**

**-610 కోట్లకు పైగా వ్యాపారంతో ముందంజలో పోచంపల్లి బ్యాంక్**

**-ఖాతాదారుల సమావేశంలో పాల్గొన్న బ్యాంకు సీఈఓ, వైస్ చైర్మన్**




**దేవరకొండ జూన్ 2 ( మహాప్రభ )** పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు కొండమల్లేపల్లి శాఖ రెండవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం బ్యాంకు ప్రాంగణంలో ఖాతాదారుల సమావేశాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్యాంకు చైర్మన్ శ్రీ తడక రమేష్, సీఈఓ శ్రీ సీత శ్రీనివాస్, వైస్ చైర్మన్ శ్రీ భారత రాజేంద్ర ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బ్యాంకు చైర్మన్ శ్రీ తడక రమేష్ మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యాంకు 22 శాఖల ద్వారా రూ. 610 కోట్లకు పైగా వ్యాపారాన్ని నిర్వహిస్తూ అద్భుతమైన ప్రగతి పథంలో దూసుకుపోతోందని హర్షం వ్యక్తం చేశారు. ఈ మొత్తం వ్యాపారంలో కొండమల్లేపల్లి శాఖ ముందంజలో ఉండటం అభినందనీయమన్నారు. మల్లేపల్లి గ్రామ ప్రజలు, ఖాతాదారులు బ్యాంకులో మరిన్ని ఫిక్సడ్ డిపాజిట్లు చేసి, రుణ సదుపాయాలను వినియోగించుకుంటూ ఆర్థికంగా ఎదగాలని ఆయన కోరారు. బ్యాంకులో అందుబాటులో ఉన్న వివిధ రకాల సేవలైన పెన్షన్ అకౌంట్లు, సేవింగ్స్ ఖాతాలు, గోల్డ్ లోన్లు, ఏటీఎం కార్డులు, నెఫ్ట్/ఆర్టీజీఎస్ సౌకర్యం, చెక్‌బుక్, యూపీఐ సేవలు, మొబైల్ బ్యాంకింగ్‌తో పాటు ప్రభుత్వ బీమా పథకాలైన పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవై, జీజేపీఏ ఇన్సూరెన్స్ సేవల గురించి ఆయన ఖాతాదారులకు వివరంగా వివరించారు. రైతులు, వ్యాపారులు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా బ్యాంకు ఉత్తమ సేవలను అందిస్తోందని తెలిపారు. రెండవ వార్షికోత్సవ సందర్భంగా కొండమల్లేపల్లి శాఖ ఖాతాదారులందరికీ బ్యాంకు సీఈఓ శ్రీ సీత శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ సతీష్ పులిజాల, బ్యాంక్ అధికారులు పోలేపల్లి కోటయ్య, డింపుల్ సింగ్, రమావత్ సంతోష్, షైక్ రహీమా, సామలటి రమేష్, కోట సత్యనారాయణలతో పాటు ప్రముఖ ఖాతాదారులు పంపాటి శ్రీధర్, బండారు శ్రీకాంత్, కేశని లింగ రెడ్డి, ఊటుకూరి శ్రీనివాస్ రెడ్డి, కమిశెట్టి హరీష్, వాసికర్ల రమేష్ మరియు పెద్ద సంఖ్యలో స్థానిక ప్రజలు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఫార్మేషన్ డే సందర్భంగా జెండాను ఆవిష్కరించిన గ్రామ సర్పంచ్.




**తూప్రాన్, జూన్ 2 (మహాప్రభ)**
తెలంగాణ రాష్ట్ర సాధన ఎంతోమంది విద్యార్థుల బలిదానాలు, రాజకీయ నాయకుల పోరాటాలు, అనేక త్యాగాల మధ్య రాష్ట్ర సాధన కల సాకారం జూన్ 2న జరిగింది. ఈ నేపథ్యంలో తూప్రాన్ మండలం ఇస్లాంపూర్ గ్రామ పంచాయతీ ముందు జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని అందరితో ఆలపించిన గ్రామ సర్పంచ్ సంతోష్ రెడ్డి. ఇందులో గ్రామ సెక్రెటరీ కల్పన, తిరుపతి రెడ్డి, శ్రీరాములు, సురేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ జోడు విజయ నవీన్, వార్డు సభ్యులు కమ్మరి నాగరాణి, బిఎన్. జీవన్ రెడ్డి, అంబటి మల్లేష్, జవాన్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.


## కోట్లాది మంది తెలంగాణ ప్రజల గుండెచప్పుడు

-తెలంగాణ రాష్ట్ర సాధన కల సాకారం



**తూప్రాన్, జూన్ 2,(మహాప్రభ)**
తెలంగాణ రాష్ట్ర సాధన తెలంగాణ లో ఉన్న కోట్లాదిమంది గుండె చప్పుడు విద్యార్థుల బలిదానాలు ఎన్నో ఇబ్బందుల మధ్య తెలంగాణ రాష్ట్ర సాధన కల జూన్ 2న సాకారమైంది. ఈ సందర్భంగా మండలం లోని కోనాయిపల్లి పిబి, వెంకటరత్నాపూర్, ఇస్లాంపూర్, దాతర్ పల్లి, మల్కాపూర్, యావపూర్ గ్రామాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేసిన గ్రామాల సర్పంచులు. ఇందులో సెక్రటరీలు, గ్రామ పాలకవర్గాల సభ్యులు, గ్రామస్తులు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అమర వీరుల కు ఘన నివాలి



**నల్లగొండ, దేవరకొండ, మే 2 ( మహా ప్రభ )**
బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ
ముఖ్య అతిథిగా పాల్గొన్న నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్
తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నల్గొండ పట్టణంలో బీఆర్ఎస్ నాయకులు అమరవీరుల స్థూపం వద్దకు వెళ్లి తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. తదుపరి నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నల్గొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ జెండాను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ,నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేయాలని బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా మాజీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.

## యువ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం లో పాల్గొన్న - వడ్త్యా రమేష్

**దేవరకొండ డివిజన్( మహాప్రభ) జూన్02**




యువ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంబరాలు కార్యక్రమంలో ప్రారంభించిన- బి ఆర్ ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ రోజు కొండమల్లెపల్లి టౌన్ యువ డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవం సంబరాలు కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమంనికి ప్రారంభించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ అనంతరం వారిని షీల్డ్ మరియు శాలువాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు పెద్దిశెట్టి సత్యనారయణ, జోహార్ నాయక్, నరేందర్, పాండు, గిరి , బీమా నాయక్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.......

# వేలాది అమరుల త్యాగఫలం...!

**-లక్షలాది ఉద్యమకారుల పోరాటం...!!**
**-కోట్లాది ప్రజల ఆకాంక్ష వెలసి ఏర్పడిన స్వరాష్ట్రం...!!!**
**- దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్**

**దేవరకొండ జూన్ 2 ( మహాప్రభ)**
అవమానాలు, అసమానతలను అంతం చేస్తూ, ఆత్మగౌరవమే ఊపిరిగా, స్వరాష్ట్రం కోసం అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ నేడు దేవరకొండ పట్టణంలోని ఆర్ డి . ఓ, ఎంపీడీఓ, మున్సిపల్ కార్యాలయాలలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభ సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కోట్లాది తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధ్యం చేసిన సోనియ



గాంధీజీ దేవరకొండ ప్రాంత ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు.
తెలంగాణ సాధన కోసం ఎన్నో ఏళ్ల పాటు జరిగిన ఉద్యమాలు, ధర్నాలు, నిరాహార దీక్షలు, విద్యార్థుల పోరాటాలు, ఉద్యోగుల సమ్మెలు, అమరవీరుల త్యాగాలు, ఉద్యమకారుల అంకితభావం ఫలితంగానే నేడు మన తెలంగాణ రాష్ట్రం. తెలంగాణ ఉద్యమంలో ప్రతి గ్రామం పోరాడింది... ప్రతి కుటుంబం త్యాగం చేసింది... ప్రతి ఉద్యమకారుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాడు. వారి కృషి,త్యాగాలు చిరస్మరణీయం.
ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు,అమరవీరులకు, ప్రజా పోరాట యోధులకు వినమ్ర నివాళి అర్పించారు. ఈ ప్రజా ప్రతినిధులు,అధికారులు,యువజన కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, నియోజకవర్గ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాలకు నివాళిగా ఘనంగా

**-తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు**
**-త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ఆర్డీవో జయచంద్రారెడ్డి**
**-తెలంగాణ సాధన స్ఫూర్తిని స్మరించుకుంటూ అమరులకు ఘన నివాళులు**
**-రైతులకు, మహిళలకు ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ**

**తూప్రాన్, జూన్ 2, (మహాప్రభ)**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు తూప్రాన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కార్యాలయాల సముదాయ భవనాన్ని తెలంగాణ సంస్కృతి, గౌరవం, స్వాభిమానం, ప్రజల ఆకాంక్షలకు ప్రతీకగా సర్వాంగ సుందరంగా అలంకరించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన వేడుకల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, వివిధ శాఖల సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.
కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తూప్రాన్ డివిజన్ రెవెన్యూ అధికారి (ఆర్డీవో) జయచంద్రారెడ్డి జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోలీసు సిబ్బంది గౌరవ వందనం సమర్పించగా, తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరుల స్మారకార్థం రెండు నిమిషాల మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్డీవో జయచంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు, పోరాటాలు జరిగాయని, ఆ మహనీయుల త్యాగాల ఫలితంగానే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని అన్నారు. తెలంగాణ సాధన స్ఫూర్తిని స్మరించుకుంటూ జరుపుకుంటున్న ఈ వేడుకల్లో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.
2014 జూన్ 2న ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని పేర్కొన్నారు. వ్యవసాయం, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, సంక్షేమ రంగాల్లో ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు.
మహిళా సంఘాల ఆర్థిక స్వావలంబన కోసం





ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని పేర్కొన్న ఆయన, తూప్రాన్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఒక ఆర్టీసీ బస్సును కొనుగోలు చేసి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ డిపోకు అద్దెకు ఇస్తే నెలకు సుమారు రూ.69 వేల వరకు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఈ తరహా కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థికాభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని చెప్పారు.
వ్యవసాయ రంగంపై మాట్లాడుతూ, ఈ ఏడాది సమృద్ధిగా సాగునీరు అందుబాటులో ఉండటంతో రైతులు అధిక విస్తీర్ణంలో పంటలు సాగు చేశారని తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేస్తోందని, కొనుగోలు చేసిన వడ్లను గోదాముల్లో భద్రపరుస్తున్నామని చెప్పారు. వెంకటరత్నాపూర్ ఐకేపీ కొనుగోలు కేంద్రంలో వంద శాతం ధాన్యం కొనుగోలు పూర్తవడంతో ఆ కేంద్రాన్ని మూసివేసినట్లు వెల్లడించారు. ప్రతి గ్రామంలో రైతులు తీసుకొచ్చే ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందవద్దని రైతులకు భరోసా ఇచ్చారు. అనంతరం తూప్రాన్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి యాంజాల కీర్తన విఠల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం విద్యార్థులు, యువత, ఉద్యోగులు, కళాకారులు, రైతులు, మహిళలు సహా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు పోరాటం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆత్మబలిదానం చేసి అమరులైన వీరులకు ఘన నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధి వేగవంతమైందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు అమల్లోకి వచ్చాయని, రాష్ట్రం మరింత అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలియజేసిన ఆమె, తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరుల సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. "జోహార్ తెలంగాణ అమరవీరులకు" అంటూ సభికులతో కలిసి నినదించారు. తెలంగాణ సాధన కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, రాష్ట్ర అభివృద్ధి ప్రస్థానాన్ని చాటిచెబుతూ తూప్రాన్‌లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అత్యంత ఉత్సాహభరితంగా, భావోద్వేగపూరిత వాతావరణంలో ముగిశాయి. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సంపూర్ణ, తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి, ఉప తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో సతీష్, ఏఈ మధు, ఆర్ఐ ప్రేమ్‌కుమార్, నాగరాజు, నవీన్, నర్సింలు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, నాయకులు యాంజాల విఠల్‌రెడ్డి, పురం రవి తదితరులు పాల్గొన్నారు.

## వి. రమణమ్మ గారి పదవీ విరమణ" కార్యక్రమంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలునాయక్

**దేవరకొండ డివిజన్( మహా ప్రభ ) జూన్02**



42 సంవత్సరాల పాటు విద్యారంగానికి విశిష్ట సేవలందించి, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దిన గౌరవనీయ ఉపాధ్యాయురాలు వి. రమణమ్మ పదవీ విరమణ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమ్మ ను ఘనంగా సన్మానించి, విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపిన ఆమె సేవలను కొనియాడారు. నాలుగు దశాబ్దాలకు పైగా అంకితభావంతో విద్యాబోధన చేసి, సమాజానికి విలువైన పౌరులను అందించిన రమణమ్మ గారి సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాల్లో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని, రమణమ్మ గారి వంటి గురువులు సమాజానికి ఆదర్శప్రాయులని ఎమ్మెల్యే గారు అన్నారు. ఆమె పదవీ విరమణ అనంతరం కూడా సమాజ సేవలో చురుకుగా కొనసాగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. "గురువు చూపిన మార్గం జీవితాంతం వెలుగునిస్తుంది" --- 42 సంవత్సరాల సేవతో వేలాది మంది విద్యార్థుల జీవితాలను తీర్చిదిద్దిన వి. రమణమ్మ గారికి హృదయపూర్వక అభినందనలు.

## డిజిటల్ బ్యాంకింగ్‌తోనే వేగవంతమైన సేవలు

-పోచంపల్లి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్
-ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు ఎవరికీ చెప్పకండి.. ఖాతాదారులకు పోచంపల్లి బ్యాంక్ అధికారుల హితవు
-దేవరకొండలో పోచంపల్లి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఖాతాదారుల మేధోమథనం

**దేవరకొండ జూన్ 2 ( మహాప్రభ )**




పోచంపల్లి అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఖాతాదారుల సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చైర్మన్ శ్రీ తడక రమేష్ , వైస్ చైర్మన్ శ్రీ భారత రాజేంద్ర ప్రసాద్ , బ్యాంక్ సీఈవో శ్రీ సీత శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఖాతాదారులకు మొబైల్ బ్యాంకింగ్ సేవలు, నాణ్యమైన ఖాతాదారుల సేవలు, ఇంటిగ్రేటెడ్ బ్యాంకింగ్ ఛానెల్స్, డిజిటల్ బ్యాంకింగ్ లావాదేవీలు, సైబర్ భద్రతపై అవగాహన కల్పించారు. బ్యాంకింగ్ సేవలను సురక్షితంగా వినియోగించుకోవడం, ఓటీపీలు, పాస్‌వర్డులు మరియు ఇతర గోప్య సమాచారాన్ని ఎవరికీ తెలియజేయరాదని సూచించారు. అలాగే పెన్షన్ ఖాతాల ప్రయోజనాలు, డిపాజిట్ పథకాలు, రుణ సదుపాయాలు మరియు బ్యాంకు అందిస్తున్న వివిధ సేవల గురించి వివరించారు. ఖాతాదారులు డిజిటల్ సేవలను విస్తృతంగా వినియోగించుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బ్యాంకు సిబ్బంది మరియు ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బిజినెస్

## వాహన విక్రయాలు భళా

**న్యూఢిల్లీ**

: కార్ల అమ్మకాలు గత నెలలో జోరుగా సాగాయి. మేలో మారుతీ సుజుకీ, కియా ఇండియాలైతే రికార్డు సేల్స్‌ను నమోదు చేశాయి. దేశీయ ఆటో రంగ దిగ్గజం మారుతీ సుజుకీ సంస్థ విక్రయాలు మునుపెన్నడూ లేనివిధంగా 1,93,535 యూనిట్లుగా ఉన్నాయి. నిరుడు మేలో 1,38,690 యూనిట్లేనని సోమవారం విడుదల చేసిన గణాంకాల్లో తేలింది. మార్కెట్‌లో ఇంధన ధరలు పెరిగినా డిమాండ్ ఏమాత్రం తగ్గకపోవడం విశేషమేనని మారుతీ సుజుకీ ఇండియా సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మార్కెటింగ్ అండ్ సేల్స్ పార్థో బెనర్జీ పీటీఐతో అంటున్నారు.నిజానికి చిన్న కార్ల విక్రయాలను పెరిగిన పెట్రో ధరలు ప్రభావితం చేయగలవు. కానీ మా కార్ల సేల్స్ ఆకర్షణీయమైన వృద్ధిని కనబర్చాయి. మినీ, కంపాక్ట్ సెగ్మెంట్ ప్యాసింజర్ కార్ల విక్రయాల్లో 42 శాతం పెరుగుదల ఉన్నది. ఆల్టో, ఎస్-ప్రెస్సో సేల్స్ గత ఏడాదితో పోల్చితే 6,776 యూనిట్ల నుంచి 16,275 యూనిట్లకు పెరిగాయి. బలెనో, సెలీరియో, డిజైర్, ఇగ్నిస్, స్విఫ్ట్, వాగనార్ అమ్మకాలు కూడా 61,960 యూనిట్ల నుంచి 81,555 యూనిట్లకు చేరాయి' అన్నారు. ఇక కియా సేల్స్ 23.6 శాతం వృద్ధిని కనబర్చాయి. తొలిసారి ఒక నెలలో 27,586 యూనిట్లను అమ్మినట్టు సంస్థ తెలిపింది.

**మే నెలలో వాహన విక్రయాలు (యూనిట్లలో)**

| సంస్థ | 2026 | 2025 |
|---|---|---|
| మారుతీ సుజుకీ | 1,93,535 | 1,38,690 |
| టాటా మోటార్స్ | 59,090 | 41,557 |
| మహీంద్రా | 58,021 | 47,837 |
| హ్యుందాయ్ | 47,837 | - |
| టొయోటా | 30,574 | 29,280 |
| కియా ఇండియా | 27,586 | 22,315 |
| టీవీఎస్ | 5,66,585 | 4,31,275 |
| హోండా | 5,18,000 | 4,65,000 |
| బజాజ్ | 4,61,257 | 3,84,621 |
| సుజుకీ మోటార్ | 1,32,244 | 1,28,897 |
| రాయల్ ఎన్‌ఫీల్డ్ | 1,03,231 | 89,429 |

## మంచి మైలేజీ ఇస్తూ దేశంలోనే అత్యంత తక్కువ ధరల్లో లభించే కార్లు ఏవో తెలుసా..?

పెట్రోల్, డీజిల్ ధరలు నిరంతరం పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు తక్కువ నెలవారీ ఖర్చులతో కూడిన కార్ల కోసం చూస్తున్నారు. అందుకే వివిధ విభాగాలలో అత్యధిక మైలేజీనిచ్చే కార్లు వార్తల్లో నిలుస్తున్నాయి. ఎంట్రీ-లెవల్ హ్యాచ్‌బ్యాక్‌ల నుండి లగ్జరీ ఈవీల వరకు, ప్రతి కేటగిరీలోనూ ఇంధన సామర్థ్యంలో రాణించే మోడల్ ఒకటి ఉంది. కొన్ని విభాగాలలో సీఎన్‌జీ కార్లు అత్యంత పొదుపుగా ఉండగా, మరికొన్నింటిలో హైబ్రిడ్ టెక్నాలజీ పైచేయి సాధిస్తోంది. ఏ విభాగంలో ఏ కారు అత్యంత ఇంధన సామర్థ్యం కలిగి ఉందో ఇప్పుడు తెలుసుకుందాం.




**ఎంట్రీ సెగ్మెంట్‌లో ఎవరు ముందున్నారు?**

మారుతి సుజుకి ఆల్టో కె10 ఎంట్రీ-లెవల్ సెగ్మెంట్‌లో అత్యంత ఇంధన సామర్థ్యం గల కారుగా నిలిచింది. దీని పెట్రోల్ వెర్షన్ లీటరుకు 24.90 కిలోమీటర్ల వరకు మైలేజీని ఇస్తుంది. కాగా దీని CNG వెర్షన్ కిలోగ్రాముకు 33.40 కిలోమీటర్ల వరకు మైలేజీని సాధించగలదు. మొదటిసారి కారు కొనేవారికి మరియు నగరంలో రోజూ నడిపే వారికి ఇది తక్కువ ఖర్చుతో కూడిన కారుగా పరిగణించబడుతుంది. అయితే, జఏ+ వెర్షన్‌లో బూట్ స్పేస్ కొద్దిగా తక్కువగా ఉంటుంది.

**విలువ విభాగంలో ఎవరు ఆధిపత్యం చెలాయిస్తున్నారు?**

రూ. 5-10 లక్షల సెగ్మెంట్‌లో మారుతి సుజుకి డిజైర్ అత్యంత సరసమైన ఎంపికగా నిలుస్తుంది. కంపెనీ ప్రకారం.. పెట్రోల్ మాన్యువల్ వెర్షన్ 24.79 కి.మీ/ మైలేజీని, ఎామీ వెర్షన్ 25.71 కి.మీ/లీ మైలేజీని అందిస్తుంది. జఏ+ వెర్షన్ 33.73 కి.మీ/కి.మీ వరకు మైలేజీని ఇస్తుందని కంపెనీ పేర్కొంది. ఇది మంచి క్యాబిన్ స్పేస్‌తో పాటు ఇంధన సామర్థ్యాన్ని కూడా అందిస్తూ, కుటుంబాలకు ఒక గొప్ప ఎంపికగా నిలుస్తుంది.

## రికార్డుస్థాయికి యూపీఐ లావాదేవీలు

**న్యూఢిల్లీ,**

యూపీఐ లావాదేవీలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. మే నెలలో రూ.29.90 లక్షల కోట్ల 23.2 బిలయన్ డాలర్ల విలువైన యూపీఐ లావాదేవీలు జరిగినట్టు ఎన్‌పీసీఐ విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఏప్రిల్ నెలలో రూ.29.03 లక్షల కోట్ల లావాదేవీలు జరుగగా, అంతక్రితం ఏడాది ఇదే నెలలో రూ.25.14 లక్షల కోట్ల స్థాయిలో ఉన్నాయి.విలువ పరంగా చూస్తే క్రితం ఏడాది ఇదే నెలలో 18.67 బిలియన్ల లావాదేవీలు జరుగగా, ఈసారి 24 శాతం వృద్ధితో 23.2 బిలియన్లకు చేరుకున్నాయని క్యాష్‌ఫ్రీ పేమెంట్స్ కో-ఫౌండర్, సీఈవో ఆకాశ్ సిన్హా తెలిపారు. వేసవి ప్రయాణాలు, ఐపీఎల్ 2026, కాలానుగుణంగా వినియోగదారులు యూపీఐ ద్వారా తమ చెల్లింపులు జరుపడం వల్లనే రికార్డు స్థాయికి చేరుకున్నాయన్నారు.




# స్పోర్ట్స్

## టీమిండియాకు కొత్త కోచ్.. స్పిన్ దళం బాధ్యతలు అప్పగింత..!

భారత జట్టుకు మరో కోచ్‌గా సాయిరాజ్ బహతులే నియమితులయ్యాడు. మాజీ ఆటగాడైన బహతులేకు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా బాధ్యతలు అప్పగించింది బీసీసీఐ . ఐపీఎల్‌లో పలు జట్ల స్పిన్నర్లను రాటుదేల్చిన ఈ మాజీ ఆటగాడు ఇకపై టీమిండియా స్పిన్ యూనిట్‌ను సానబెడుతాని మంగళవారం ఎక్స్ వేదికగా వెల్లడించింది. టీమిండియా పురుషుల సీనియర్ జట్టుకు కోచ్‌గా వ్యవహరించడాన్ని గొప్ప గౌరవంగా భావిస్తున్నట్టు బహతులే తెలిపాడు ఐపీఎల్ ముగియడమే ఆలస్యం.. భారత జట్టుకు కొత్తకోచ్‌ను ఖరారు చేసింది బీసీసీఐ. అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టు, వన్డే సిరీస్ ఆరంభానికి ముందే స్పిన్ బౌలింగ్ కోచ్‌గా సాయిరాజ్ బహతులేను నియమించింది. దేశవాళీ క్రికెట్ దిగ్గజమైన ఆయన అంతర్జాతీయ క్రికెట్‌లోనూ గొప్పగా రాణించాడు సాయిరాజ్ బహతులే. ఆటగాడిగా, కోచ్‌గా ఆయన అనుభవం భారత జట్టుకు ఎంతగానో ఉపయోగపడనుంది.ఏళ్లుగా దేశవాళీలో, ఫ్రాంచైజీ క్రికెట్‌లో స్పిన్నర్లను సానబెట్టడంలో బహతులే విజయవంతమయ్యాడు. అందుకని బహతులేను స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమించాం అని బీసీసీఐ వెల్లడించింది. ఐపీఎల్‌లో మెరిసే అటగాళ్లకే కాదు బౌలర్లను సానబెట్టే కోచ్‌లకు బీసీసీఐ అవకాశాలు కల్పిస్తోంది అనడానికి బహతులే నియామకమే తాజా ఉదాహరణ.



**ఎంతో గర్వకారణం**

టీమిండియా కోచ్‌గా నియమితులవ్వడం పట్ల బహతులే సంతోషం వ్యక్తం చేశాడు. 'భారత జట్టుకు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా నియమితులవ్వడం నిజంగా గొప్ప గౌరవం. ఆటగాడిగా దేశానికి ప్రాతినిధ్యం వహించడం ఎంతో గర్వకారణం. ఇప్పుడు కోచ్‌గా భారత క్రికెట్ విజయాల్లో భాగమయ్యే అవకాశం దక్కడం ఎంతో ప్రత్యేకం. అన్ని ఫార్మాట్లలో విజయవంతమవ్వడానికి ఆటగాళ్లు, సహాయక సిబ్బందితో కలిసి పనిచేసేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నా' అని వెల్లడించిన బహతులే ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్ జట్లకు స్పిన్ బౌలింగ్ కోచ్‌గా సేవలందించాడు.

**దేశవాళీలో హిట్..**

మహారాష్ట్రకు చెందిన సాయిరాజ్ బహతులే ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో రెండు దశాబ్దాలు మెరిశాడు. ముంబై, మహారాష్ట్ర, అస్సాం, ఆంధ్ర, విదర్భ జట్లకు ప్రాతినిధ్యం వహించిన బహతులే 188 మ్యాచులు ఆడాడు. తన స్పిన్ మ్యాజిక్‌తో 188 వికెట్లు తీయడమే కాకుండా.. బ్యాట్‌తోనూ రాణించి 6,176 పరుగులు సాధించాడు. దేశవాళీలో ఆల్‌రౌండర్ అనిపించుకున్న అతడికి దేశం తరఫున ఎక్కువ అవకాశాలు దక్కలేదు. టీమిండియా తరఫున బహతులే రెండు టెస్టులు, 8 వన్డేలు మాత్రమే ఆడాడు.

## నెట్ బౌలర్‌గా 'బారాముల్లా ఎక్స్‌ప్రెస్'..

### -ఐపీఎల్ స్టార్లకు పిలుపు..!

ఐపీఎల్ సందడి ముగియడంతో త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్ జోష్ మొదలవ్వనుంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ లో భాగంగా భారత జట్టు సొంత గడ్డపై అఫ్గనిస్థాన్‌ను ఢీ కొట్టనుంది. ఏకైక టెస్టు కోసం ఇప్పటికే స్క్వాడ్‌ను ప్రకటించిన సెలెక్టర్లు నెట్ బౌలర్‌గా అకీబ్ నబీ ని తీసుకున్నారు. నబీని స్క్వాడ్‌లోకి తీసుకోకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తడంతో ఎట్టకేలకు నెట్ బౌలర్‌గా తీసుకున్నారు. ఐపీఎల్ 19వ సీజన్‌లో ఆకట్టుకున్న ప్రిన్స్ యాదవ్ , గుర్జప్నీత్ సింగ్‌లు సైతం ఎంపికయ్యారు.అఫ్గనిస్థాన్‌తో ఏకైక టెస్టుతో భారత జట్టు స్వదేశంలో మళ్లీ అంతర్జాతీయ క్రికెట్ ఆడనుంది. ఈ మ్యాచ్‌లో భారీ తేడాతో గెలుపొంది డబ్ల్యూటీసీలో ముందంజ వేయాలని శుభ్‌మన్ గిల్ సేన ఆశిస్తోంది. దాంతో.. ధనాధన్ టీ20 నుంచి బ్యాటర్లు సుదీర్ఘ ఫార్మాట్‌కు అలవాటు పడేందుకు నెట్ బౌలర్లు కీలకం కానున్నారు. అందుకని.. అఫ్గన్ టెస్టుకు ముందే ఆరుగురు (ముగ్గురు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లు) యువకెరటాలను సెలెక్టర్లు ఎంపిక చేశారు. జుమ్ముకశ్మీర్ తొలిసారి రంజీ ఛాంపియన్‌గా నిలవడంలో కీలకమైన అకీబ్ నబీతో పాటు ఐపీఎల్ స్టార్లు ప్రిన్స్ యాదవ్, గుర్జప్నీత్ సింగ్‌లు స్క్వాడ్‌తో కలువనున్నారు. కాబూలీ స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొనేందుకు సరాన్ష్ జైన్(ఆఫ్ స్పిన్నర్), శివాంగ్ కుమార్(లెగ్ బ్రేక్), జీషన్ అన్సారీ(ఎడమచేతి మణికట్టు స్పిన్నర్)లు నెట్స్‌లో భారత క్రికెటర్లకు బౌలింగ్ చేయనున్నారు. ముల్లన్‌పూర్‌లో జూన్ 6 నుంచి10వ తేదీ వరకు భారత్, అఫ్గనిస్థాన్ మధ్య ఏకైక టెస్టు జరుగనుంది.




**నెట్ బౌలర్లు :** అకీబ్ నబీ, ప్రిన్స్ యాదవ్, గుర్జప్నీత్ సింగ్, సరాన్ష్ జైన్, జీషన్ అన్సారీ, శివాంగ్ కుమార్.

## లార్డ్స్ టెస్టుకు ఓపెనర్‌గా 'గే'.. యువ పేసర్ అరంగేట్రం..!





ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27లో ఆరో స్థానంలో కొనసాగుతున్న ఇంగ్లండ్ స్వదేశంలో న్యూజిలాండ్ తో తలపడుతోంది. మూడు టెస్టుల సిరీస్‌కు సన్నద్ధమైన ఇంగ్లండ్ మంగళవారం తమ జట్టును ప్రకటించింది. లార్డ్స్ స్టేడియంలో జూన్ 4 గురువారం నుంచి మొదలయ్యే తొలి టెస్టుకోసం ఓపెనర్‌గా ఎమిలియో గే ఎంపికయ్యాడు. దేశవాళీలో పరుగుల వరద పారించిన గే ఈ మ్యాచ్‌తో సుదీర్ఘ ఫార్మాట్‌లో అరంగేట్రం చేయనున్నాడు. పేసర్ సోనీ బేర్ కూడా లార్డ్స్ టెస్టుతో ఎంట్రీ ఇచ్చే అవకాశముంది.సొంతగడ్డపై బెన్ స్టోక్స్ సేన న్యూజిలాండ్‌తో మూడు టెస్టుల సిరీస్ ఆడనుంది. ఇరుజట్ల మధ్య జూన్ 4 న తొలి టెస్టు జరుగనుంది. దాంతో.. ఆనవాయితీ ప్రకారం రెండు రోజుల ముందే ఇంగ్లండ్ తమ తుది జట్టును ప్రకటించింది. స్టోక్స్ సారథిగా 12 మందితో కూడిన బృందంలో ఎమిలియో గే ఓపెనర్‌గా, సోనీ బేకర్ పేసర్‌గా ఎంపికయ్యారు.టాపర్డర్‌లో క్రాలే, ఓలీ పోప్ స్థానంలో గే, జాకబ్ బెథెల్ బరిలోకి దిగడం ఖాయమనిపిస్తోంది. జోష్ టంగ్, అట్కిన్సన్, ఓలీ రాబిన్సన్‌లలో ఒకరి స్థానంలో బేకర్ కొత్త బంతిని పంచుకునే అవకాశముంది. ఇంగ్లండ్ న్యూజిలాండ్ జట్లు జూన్ 17 న రెండో టెస్టు, జూన్ 25 నుంచి మూడో టెస్టు జరుగనుంది.

ఇంగ్లండ్ తుది జట్టు (తొలి టెస్టు కోసం) : బెన్ డకెట్, ఎమిలియో గే, జాకబ్ బెథెల్, జో రూట్, హ్యారీ బ్రూక్, జేమీ స్మిత్(వికెట్ కీపర్), బెన్ స్టోక్స్(కెప్టెన్), ఓలీ రాబిన్సన్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, షోయబ్ బషీర్, సోనీ బేకర్.

PAGE NUMBER 08
MAHAA PRABHA NEWS
సినిమా
తెలుగు దినపత్రిక WWW.MAHAAPRABHA.COM
బుధవారం 03-06-2026
నమస్తే మహాప్రభ

# యూట్యూబ్‌ను షేక్ చేస్తున్న 'ది జర్నీ ఆఫ్ పెద్ది' వీడియో




గ్లోబల్ స్టార్ రామ్ చరణ్, జానీ కపూర్ జంటగా దర్శకుడు బుచ్చిబాబు సన దర్శకత్వంలో రూపుదిద్దుకున్న భారీ స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా 'పెద్ది'. ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందించిన ఈ చిత్రం జూన్ 4న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలవుతున్న నేపథ్యంలో, చిత్ర యూనిట్ తాజాగా విడుదల చేసిన 'ది జర్నీ ఆఫ్ పెద్ది' వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. శ్రేయాస్ మీడియా ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ స్పెషల్ వీడియోలో సినిమా అనౌన్స్‌మెంట్ చేసినప్పటి నుంచి, షూటింగ్ విశేషాలు, ప్రమోషన్స్ వరకు ఈ చిత్రం క్రియేట్ చేసిన సంచలనాన్ని అద్భుతంగా చూపించారు.రామ్ చరణ్ రగ్గడ్ లుక్, బుచ్చిబాబు సన మార్క్ ఎమోషన్స్ ఈ సినిమాపై మొదటి నుంచీ భారీ హైప్‌ను క్రియేట్ చేయగా, ఆ అంచనాలన్నింటినీ ఈ వీడియోలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ముఖ్యంగా ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన మ్యూజికల్ సెన్సేషన్ 'చికిరి చికిరి' సాంగ్ మేకింగ్ విజువల్స్, ఇన్స్టాగ్రామ్ రీల్స్, షార్ట్స్ ఏ రేంజ్‌లో వైరల్ అయ్యాయో ఇందులో ప్రత్యేకంగా హైలైట్ చేశారు. అలాగే ఇటీవల మే 23న భోపాల్‌లో జరిగిన గ్రాండ్ మ్యూజికల్ మరియు ప్రీ-రిలీజ్ ఈవెంట్ విజువల్స్, అక్కడ రామ్ చరణ్, జానీ కపూర్, డైరెక్టర్ బుచ్చిబాబు, ఏఆర్ రెహమాన్ లతో కూడిన చిత్ర యూనిట్ చేసిన సందడి ఈ వీడియోలో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. రామ్ చరణ్ ఈ చిత్రంలో క్రికెటర్, రన్నర్, మరియు పెహల్వాన్ వంటి మల్టిపుల్ స్పోర్ట్స్ అవతార్స్‌లో కనిపించనుండగా, కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు శర్మ, బొమన్ ఇరానీ కీలక పాత్రలు పోషించారు. వృద్ధి సినిమాస్ నిర్మించిన ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పిస్తున్నారు. ఈ గురువారం (జూన్ 4) న థియేటర్లలో 'పెద్ది' జాతర ఎలా ఉండబోతుందో ఈ 'జర్నీ వీడియో' చూస్తేనే అర్థమవుతోంది.




అందాలతో కవ్విస్తున్న హాట్ బ్యూటీ యుక్తి తరేజా..

# ఆకట్టుకుంటున్న రష్మిక, షాహిద్ కపూర్ 'కాక్‌టెయిల్ 2' ట్రైలర్!




బాలీవుడ్ స్టార్ హీరో షాహిద్ కపూర్, స్టార్ హీరోయిన్లు కృతి సనన్, రష్మిక మందన్న ప్రధాన పాత్రల్లో రాబోతున్న చిత్రం కాక్‌టెయిల్ 2. జూన్ 19న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. 2012లో సైఫ్ అలీ ఖాన్, దీపికా పదుకొణె, డయానా పెంటీ కాంబినేషన్‌లో వచ్చి సూపర్ హిట్ 'కాక్‌టెయిల్' సినిమాకు ఇది సీక్వెల్‌గా వస్తోంది. హోమి అదజానియా దర్శకత్వం వహించిన ఈ చిత్రం, ఇటలీలోని అందమైన లోకేషన్ల నేపథ్యంలో స్నేహం, ప్రేమతో కూడిన ఒక కాంప్లికేటెడ్ ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ సినిమా రాబోతుంది. ఈ ట్రైలర్ చూస్తుంటే రష్మిక -- షాహిద్ ప్రేమికుల కనిపిస్తుండగా కృతి సనన్ స్నేహితురాలిగా కనిపించబోతుంది. అయితే స్నేహంతో మొదలైన వీరి ప్రయాణం ఎలాంటి కాంప్లికేటెడ్ లవ్ ట్రయాంగిల్‌గా మారుతుంది అనేది సినిమా కథ. ఈ ట్రైలర్‌లో ఫస్ట్ పార్ట్‌లోని సూపర్ హిట్ సాంగ్ తుమ్ హీ హో బంధు రీమిక్స్ వెర్షన్ పాత జ్ఞాపకాలను గుర్తుచేస్తూ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలిచింది. దినేష్ విజన్, లవ్ రంజన్, ప్రమిత ఆర్ విజన్, అంకుర్ గార్గ్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి ప్రీతమ్ సంగీతం అందిస్తున్నారు.

# 'పెద్ది' కథ పడి లేచిన మనిషిది: బుచ్చిబాబు



దర్శకుడు బుచ్చిబాబు 'పెద్ది' గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం ఒక ఆటగాడి కథ కాదని, చుట్టూ ఉన్నవారిని మార్చే కథ అని తెలిపారు. అలాగే ఇది పడి లేచిన మనిషి కథ అంటూ పేర్కొన్నారు. ఈ సినిమా కోసం ఐదేళ్ల గ్యాప్ తీసుకున్నానని, రామ్ చరణ్ తన కథను ఎలాంటి మార్పులు లేకుండా అంగీకరించడం గొప్ప విషయమని ఎమోషనల్ అయ్యారు. సినిమా అవుట్‌పుట్‌పై నమ్మకం వ్యక్తం చేస్తూ, తాను 100 సార్లు చూసినా చివరి 40-50 నిమిషాలు ఎమోషనల్ అవుతానని చెప్పారు.




# నా వ్యక్తిగత జీవితంలోకి తొంగి చూడొద్దు..

## -రూమర్లపై త్రిష పరోక్ష కౌంటర్!

కోలీవుడ్ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్,ప్రముఖ నటి త్రిష కృష్ణన్ గురించి గత కొంతకాలంగా సోషల్ మీడియాలో అనేక రకాల ప్రచారాలు జరుగుతున్నాయి. వీరిద్దరి మధ్య ప్రత్యేక బంధం ఉందంటూ వస్తున్న పుకార్లు అభిమానులు, నెటిజన్లలో పెద్ద చర్చకు దారితీశాయి. ముఖ్యంగా విజయ్ వ్యక్తిగత జీవితానికి సంబంధించిన వార్తలు వెలుగులోకి వచ్చిన తర్వాత ఈ రూమర్ల తీవ్రత మరింత పెరిగింది. అయితే ఈ ప్రచారాలపై అటు విజయ్ గానీ, ఇటు త్రిష గానీ ఇప్పటివరకు ప్రత్యక్షంగా స్పందించింది లేదు. కానీ తాజాగా త్రిష సోషల్ మీడియాలో చేసిన ఒక పోస్ట్ మాత్రం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. తన వ్యక్తిగత జీవితంపై జరుగుతున్న చర్చలకు పరోక్షంగా సమాధానం ఇచ్చినట్లుగా ఆమె పోస్టు ఉండటంతో నెటిజన్లు దానిపై ఆసక్తికరంగా స్పందిస్తున్నారు.త్రిష తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో ప్రశాంతంగా నిద్రిస్తున్న తన పెంపుడు కుక్క ఫోటోను షేర్ చేసింది. ఆ ఫోటోకు జత చేసిన క్యాప్షన్ అందరి దృష్టిని ఆకర్షించింది. "నా విషయాల్లో ముక్కు పెట్టడానికి నేను అనుమతించే ఒకే ఒక్క ముక్కు ఇదే" అంటూ ఆమె రాసుకొచ్చింది. ఈ వ్యాఖ్యను చాలా మంది సోషల్ మీడియాలో తన గురించి వస్తున్న రూమర్లకు ఇచ్చిన కౌంటర్‌గా భావిస్తున్నారు. త్రిష ఎవరినీ నేరుగా ఉద్దేశించి మాట్లాడకపోయినా, తన వ్యక్తిగత జీవితంపై నిరంతరం చర్చలు చేసే వారికి ఇది గట్టి సందేశమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సెలబ్రిటీల వ్యక్తిగత విషయాలపై అనవసర ఊహాగానాలు, సోషల్ మీడియా ట్రోలింగ్ పెరుగుతున్న నేపథ్యంలో త్రిష ఈ విధంగా స్పందించడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల త్రిష చేసిన ప్రతి సోషల్ మీడియా పోస్ట్ అభిమానుల మధ్య వైరల్ అవుతుండగా, ఈ తాజా పోస్ట్ కూడా భారీగా షేర్ అవుతోంది. కొందరు ఆమె ధైర్యాన్ని ప్రశంసిస్తుంటే, మరికొందరు ఇది రూమర్లకు ఇచ్చిన సూటి సమాధానమని వ్యాఖ్యానిస్తున్నారు. మొత్తానికి, త్రిష తన వ్యక్తిగత జీవితంపై వస్తున్న ప్రచారాలను పెద్దగా పట్టించుకోకుండా తనదైన శైలిలో స్పందించింది. ఈ పోస్ట్‌తో అయినా ఆమె గురించి జరుగుతున్న ఊహాగానాలు తగ్గుతాయా లేదా అన్నది చూడాల్సి ఉంది.

Edited,Printed,Published & Owned by Mr.Nakka Raju, RNI No : TGTEL/26/A0738, Printed at NEWS 24HRS MEDIA SERVICES,Suryapet,- 508213 Telangana.
Published at 1-113 Prabhat Nagar,Chaitanyapuri,Rangareddy,Telangana - 500060.Telangana State. EDITOR : Mr.NAKKA RAJU, Cell 9160600610 | netibharath.daily@gmail.com